నేడే దువ్వాడ నామినేషన్

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి నియోజకవర్గం వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ నేడు స్థానిక వెంకటేశ్వర ఆలయం నుండి బయలుదేరి అంబేద్కర్ జంక్షన్ మీదుగా రైల్వే గేట్ దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి రెండు గంటలకు నామినేషన్ వేస్తామని ఈ కార్యక్రమానికి నాలుగు మండల కార్యకర్తలు, ఓటరు మహాశయులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నామినేషన్ల ప్రక్రియకు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ నియామకం

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలో జరిగే ఎన్నికల నామినేషన్లకు సంబందించి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ, ఏ.త్రినాధరావును రాష్ట్ర ఎన్నికల సంఘం నియామకం చేసింది. వచ్చే మే నెల 13వ తేదీన జరిగే శాశనసభ, లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్ధులు ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకూ తమ నామినేషన్లు నరసన్నపేట తహాశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. అయితే నామినేషన్ల ప్రక్రియ జరిగే సమయంలో రాజకీయ పార్టీల వలన శాంతి, భద్రతలకు భంగం కల్గకుండా వుండేందుకు స్పెషల్ బ్రాంచ్‌కు చెందిన డిఎస్పీ, త్రినాధరావు ఆధ్వర్యంలో పర్యవేక్షణ వుంటుంది. గురువారం ఆయన మండలంలో పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, స్థానిక తహాశీల్ధార్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ, బి.ప్రసాదరావు, ఎస్.ఐ, అశోక్‌బాబు, పోలీసు సిబ్బంది వున్నారు.

తెలుగు దేశం ప్రభుత్వంతోనే ప్రాంతాల అభివృద్ధి

విశాలాంధ్ర -నంతబొమ్మాలి... తెలుగుదేశం ప్రభుత్వంతోనే మన ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. బుధవారం బోరుభద్ర పంచాయతీ గోదాలం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని అన్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చం నాయుడు, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు లను అత్యధిక మెజార్టీతో గెలిపించి, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడే విధంగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, మన బలం ఏంటో నిరూపించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఐటీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తీర్మానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం లోని బీఎస్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ ఎంపీ అభ్యర్థితోపాటు ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించేందుకు ఎన్నికల ప్రణాళిక వ్యూహాలపై సమీక్ష సమావేశం గురువారం జరిగిందని బీఎస్పీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి మరియు పార్లమెంట్ ఇంచార్జ్ నాయుడుగారి రాజశేఖర్ పేర్కొన్నారు. యూపీలో ఏ విధంగా అయితే అధికారంలోకి వచ్చిందో అదే విధంగా ఏపీలో పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఎన్నికల కమిటీ ఇంచార్జ్ రిటైర్డ్ ఆర్డీవో గరికివాడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి నర్సింగ్ యాదవ్, ఎచ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జి రామారావు, ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి సోమేశ్వరరావు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వేదభిషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే వైఎస్ఆర్సీపీ లక్ష్యం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే వైఎస్ఆర్సీపీ లక్ష్యం అని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం మండలం చినవంక, డోకులపాడు, గుళ్లల పాడు, శరదాపురం, తాడివాడ, కిడిసింగి, వజ్రపుకొత్తూరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రపుకొత్తూరు అక్కుపల్లి మీదుగా కాశీబుగ్గ, టెక్కలిపత్నం నుంచి నువ్వలేవు వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టే మని అన్నారు. ప్రతీ ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమం జరుగుతుందని అన్నారు. వైఎస్ఆర్సీపీ నవరత్నాలు తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్ వేసి ఎంఎల్ఏగా తనను, ఎంపీగా పెరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గురయ్య నాయుడు, సర్పంచ్‌లు నర్తు లక్ష్మినారాయణ, వడ్డీ సరిత కరుణాకర్, వైఎస్ఆర్సీపీ నాయకులు దువ్వాడ మదుకేశ్వరరావు, ఐరోతు హేమంత్, రెయ్య శ్రీను, నర్తు శేషయ్య, ప్రేమకుమార్, కొర్రయి గిరి, బగాతి హరికృష్ణ, క్లస్టర్ ఇంచార్జీ దున్న బాలరాజు, కొల్లి భాస్కరరావు, బచ్చలి జోగారావు, బమ్మిడి మోహనరావు, దువ్వాడ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

23న రవికుమార్ నామినేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికల సమరానికి బిజెపి జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయ నున్న ఆముదాలవలస తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కూన రవికుమార్ నామినేషన్ ఏప్రిల్ 23 మంగళవారం 10 గంటల 47 నిమిషాలకు దాఖలు చేయనున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించ నున్నారు. అక్కడ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు అందించేం దుకు ముహూర్తాన్ని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ సభ్యులు అంతా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఆమదాలవలస నియో జకవర్గం ప్రజలు ఏకం కావాలని పిలుపు నిచ్చారు.

నేడు ఏడు రోడ్ల కూడలిలో మానవహారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఓటరు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఏడు రోడ్ల కూడలిలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలానీ సమూన్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మానవహారం ఏర్పాటు చేసిన అనంతరం అక్కడ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు తాగునీటికి అంతరాయం

విశాలాంధ్ర -హిరమండలం: మేజర్ పంచాయతీ పరిధిలో శుభలాయి, పాత హిరమండలం, హిరమండలం కొన్ని వీధులు నందు ఇన్ వెల్ లో పూడిక తీత చేపట్టడం వలన శుక్రవారం ఉదయం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని ఆర్డబ్ల్యూఎస్ సాగర్, పంచాయతీ ఈవో స్నేహం ప్రజా రాంబాబు తెలిపారు. దీనిని ప్రజలందరు సహకరించాలని ఒక ప్రకటనలో వారు కోరారు.

అప్రకటిత విద్యుత్ కోత

విశాలాంధ్ర -మందస: మందసతో పాటు మండలంలో పగలు, రాత్రి పూట అప్రకటితంగా విద్యుత్ కోత అమలవుతోంది. వేళ పాళా లేకుండా కోత విధిస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరో పక్క విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలిగిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కోత వేళలు ప్రకటించాలని లేకుంటే అప్రకటిత విద్యుత్ కోతను ఎత్తి వేయాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీలో 20మంది చేరిక

విశాలాంధ్ర-పలాస : తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై మండలం కైజోల గ్రామానికి చెందిన 20 మంది పలాస నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి శిరీషా సమక్షంలో పార్టీలో గురువారం చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్, కుత్తుం లక్ష్మణాం, లొడగల కామేషు, గంగారాం, వంకల కూర్మారావు, దువ్వాడ సంతోషం, దానేటి పద్మజ, సవర సోమేష్‌లు పాల్గొన్నారు.

కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బొరివంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త రెయ్యి భాగ్యవతి(38) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బెందాలం అశోక్ ఆమె స్వగృహానికి చేరుకొని రెయ్యి భాగ్యవతి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. భాగ్యవతి పాడెను గ్రామం నుండి స్మశాన వాటిక వరకు మోసి తన సంతాపాన్ని తెలియజేశారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి మహిళా కార్యకర్తను కోల్పోయిందని తనతో చేసిన సేవలని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ తెదేపా, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్ స్టేషన్ కు ఆర్డిఎస్ఎస్ స్కీం లో కొత్తగా పోల్స్ ఎరెక్షన్,లైన్ స్ట్రిన్నింగ్ కొరకు బొరివంక సబ్స్టేషన్‌కు వస్తున్న 33 కెవి లైన్ కు దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించుట కొరకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ జి ప్రసాద్, ఏఈ నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డిఎస్ఎస్ స్కీం లో కొత్తగా పోల్స్ ఎరెక్షన్, లైన్ స్ట్రిన్నింగ్, 33 కె.వి లైన్ కి దగ్గర ఉన్న చెట్లు కొమ్మలు తొలగించుట కొరకు 11కేవీ మానిక్యపురం, 11 కె.వి ఆర్డబ్ల్యూఎస్,11 కె.వి ఇద్ది వాణిపాలెం,11 కె వి బొరివంక ఫీడర్స్ కి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, దూగానపుట్టుగ, బిజీ పుట్టుగ, బొరివంక, ఇద్ది వానిపాలెం, వరక పంచాయతీల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

ఎంజీఆర్ సమక్షంలో పలువురు చేరిక



విశాలాంధ్ర-కొత్తూరు.. కొత్తూరు మండలంలో వైసిపికి చెందిన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావుతో పాటు ఏడుగురు ఎంపీటీసీ యెనిమిది మంది సర్పంచ్‌లు, పలువురు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పలువురు గ్రామస్థాయి వైసిపి నాయకులు వైసిపి పార్టీకి రాజీనామాలు చేసి తెలుగుదేశం పార్టీ లో చేరారు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాతపట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సమక్షంలో వైసిపి పార్టీ కి రాజీనాలు చేసి టీడీపీ పార్టీలో చేరారు వీరిని ఎంజీఆర్ సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పేరు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏ.మాధవ్ రావు, వై.దాస్ నాయుడు, ఏం.గాంధీ, వి.సుధాకర్. జి.కమలాకర్, ఏ.దశరథరావు తదితరులు న్నారు.

ఎన్‌డిఎతోనే అభివృద్ధి... ఎన్ఈఆర్

110 కుటుంబాలు కూటమిలోకి చేరిక

విశాలాంధ్ర-రణస్థలం : ఉమ్మడి పార్టీలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుందని (ఎన్‌డిఎ) ఎచ్చెర్ల అసెంబ్లీ బిజెపి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) తెలిపారు. గురువారం మండలంలో మెంటాడ పంచాయితీ ప్రజలతో ఉమ్మడి పార్టీలు నాయకలుతో ఆత్మీయ కలయక సమావేశంలో మాజీ ఎంపీటీసి సభ్యులు సీరపు పైడిరెడ్డి ఆద్వర్యంలో సుమారు110 కుటుంబాలు వైసీపీ ఎన్‌డిఎ కూటమిలోకి ఎన్ఈఆర్ చేతులుమీదగా కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఈఆర్ మాట్లాడుతూ అవకాశం ఇవ్వండి. నియోజకవర్గం అభివృద్దే లక్ష్యం పని చేస్తానని ఓటర్లను కోరారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, యువతకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. అధికారం చెపట్టిన వెంటనే ప్రతి మహిళకు నెలకు రూ॥1500,ఉచిత బస్ ప్రయాణం,ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలేండర్లు,స్కూల్‌కు వెళ్లి ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ॥ 15000,ప్రతి రైతుకు ఏటా రూ॥ 20000, యువతకు 20 లక్షలు ఉపాది అవకాశాలు, రూ॥ 3000 నిరుద్యోగ బృతి కల్పిస్తామని ఓటర్లకు వివరించారు. వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ది జరగలేదని, నిరుద్యోగ సమస్యస మరింత పెరిగిందని ఆయన ఆరోపించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ఎన్ఈఆర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే విజయనగరం పార్లమెంట్‌కు కలిశెట్టి అప్పలనాయుడుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసమా వేశంలో ఉమ్మడిపార్టీ నాయుకులు లంక ప్రభాకరరావు, జీరు గురునాధరెడ్డి, పిసిని జగన్నాధం నాయుడు, దుమ్ము అశోక్, పిన్నింటి భానోజీనాయుడు, డిజిఎం ఆనందరావు, అప్పడుదొర, లక్ష్మణరావు, రౌతు శ్రీను, కె సూర్యనారాయణ, లంక శ్యామలరావు, కనకారావు, రమేష్ బస్వ గోవిందరెడ్డి, పోలీసు, విశ్వక్సేన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో పోటీ రసవత్తరం

వేడెక్కుతున్న రాజకీయ వాతావరణం

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారుతుండడంతో అభ్యర్ధుల మధ్య పోటీ రసవత్తరంగా మారి రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. పలాస స్థానానికి వైసిపి అభ్యర్థిగా డాక్టర్ సిదిరి అప్పలరాజు, తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థిగా గౌతు శిరీష, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మజ్జి త్రినాథ్ బాబు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థిగా అప్పలస్వామిలు పోటీ చేస్తున్నారు.అయితే వైసిపి టిడిపి అభ్యర్థుల మధ్యనే గట్టి పోటీ నెలకొంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పలాస పర్యటన సందర్భంగా ఆయన సమక్షంలో వైసీపీ సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీకాంత్ జయశ్రీ దంపతులు, మందస మండలానికి చెందిన బిజెపి నాయకులు కొర్ల కన్నారావు, హరిపురం కు చెందిన వైసిపి నాయకులు కొత్ర రామారావులు తెలుగుదేశం పార్టీలో చేరగా, పలాస మండల మాజీ తెలుగుదేశం ఎంపీపీ బత్తిని హేమేశ్వరరావు తో పాటు ఆయన అనుచరులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైసీపీలో చేరారు. ఇరు పార్టీల్లో నాయకుల చేరికలు ఎక్కువ కావడంతో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. టిడిపి అసంతృప్తి వాదులను వైసిపి గాలం వేస్తుండగా వైసీపీ అసంతృప్తి వాదులను 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నుంచి వైసీపీలోకి వెళ్లిన వారిని టిడిపి గాలం వేస్తుంది. దీంతో రాజకీయ పరిశీలకులు ఊహించని విధంగా ఇరు పార్టీల అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయానికి రెండు పార్టీలు నుంచి వలసలు ఎక్కువగా ఉండే అవకాశాలు లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ, టెక్కలి వైసిపి అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ సోదరుడు దువ్వాడ శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆ కుటుంబంలో చిచ్చు రేగుతుందని పరిశీలకులు భావిస్తుండగా తన సోదరుడు వైసిపి వీడినంత మాత్రాన ఎటువంటి ప్రభావం ఉండదని డాక్టర్ అప్పలరాజు విజయానికి కృషి చేస్తానని శ్రీనివాస్ ప్రకటించడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడిగా పోటీ చేస్తున్న తరుణంలో బిజెపి కి చెందిన నాయకుడు కొర్ల కన్నారావు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో బిజెపిని వీడి టిడిపిలో చేరడం పై పలువురు సంశయం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే శివాజీ పాలన కాలంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన కన్నారావు భార్య కొర్ల కవిత మందస ఎంపీపీగా కొనసాగిన నాయకుల అణచివేత ధోరణికి విసిగిపోయిన కన్నారావు తన భార్య కవిత చే ఎంపీపీ పదవికి రాజీనామా చేయించారని ఇప్పటికీ మండల ప్రజలు మరచి పోలేకపోతున్నారు. తరువాత కన్నారావు వైసీపీలో కొంతకాలం కొనసాగిన ఇక్కడ తన పాచిక పారదని తెలుసుకుని బిజెపిలోకి చేరారు. మళ్లీ ఇప్పుడు తెలుగుదేశంలో చేరడం పై బిజెపి నాయకులు గుర్రుగా ఉన్నట్టు తెలుస్తుంది. పలాస కు చెందిన ఒక నాయకుడు సూది కొండను, వజ్రపుకొత్తూరు కు చెందిన ఒక నాయకుడు తాడికొండను, మందస చెందిన ఒక నాయకుడు పిడి మందస కొండను ఆక్రమించుకునేందుకు చేసిన ప్రయత్నాలను వైసీపీ అధినాయకుడు అడ్డుకోవడంతో ఆ ముగ్గురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. ఈ ముగ్గురు నాయకులు వైసీపీ అభ్యర్థి డాక్టర్ అప్పలరాజు విజయాన్ని అడ్డుకుంటామని చంద్రబాబు నాయుడు వద్ద శపథం చేసినట్లు తెలుస్తోంది. అయితే నాయకులు పార్టీలు మారిన వారి వెంట కార్యకర్తలు వెళ్లలేదని ఓటర్ లను ఏ నాయకుడు ప్రసన్నం చేసుకుంటారో వారి విజయం తధ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు నాయుడు పర్యటనతో తెలుగుదేశం పార్టీలో జోష్ నింపగా వైసీపీలో కేవలం మంత్రి అప్పలరాజు మాత్రమే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రచారం చేసుకు పోతున్నారు.

ఆంధ్రా అభివృద్ధి చెందాలంటే బాబు గెలవాలి : ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-సోంపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పిలుపు నిచ్చారు. ఈ మండలం బారువ మేజర్ పంచాయతీ కొత్తూరు గ్రామంలో గురువారం రాత్రి అశోక్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్‌కు మళ్లీ అవకాశం ఇచ్చి రాష్ట్రాన్ని మళ్లీ అదోగతిపాలు చేయవద్దని పిలుపునిచ్చారు. మహిళా సంక్షేమానికి, విద్యారంగం అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఉపాధి అవకాశాల కల్పనకు, అవినీతి లేని పాలనకు బాబు మళ్లీ సీఎం కావాలని పేర్కొన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతోగెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తీరప్రాంత గ్రామాల్లో తెదేపా నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈ మండలం తీరప్రాంత గ్రామాలైన కొల్లిపాడు, శ్రీపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు నయుడు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యే కింజరాపు అచ్చంనాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీ మారావు, ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న. ఐటీడీపి, తెలుగుయువత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రణస్థలం : ఐదవ రోజు ఫైర్ సర్వీస్ వీక్‌లో భాగం పైడిభీమవరం గ్రామంలో గల అపిటోరియా ఫార్మా లిమిటెడ్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కంపెనీ సిబ్బందికి ఇండస్ట్రీస్ నందు జరుగు అగ్ని ప్రమాదాలు గురించి అవగాహన కల్పించి, హెూసేస్, హైడ్రెంట్స్, స్ప్రింకలర్స్, ఎక్స్టింగ్విసర్స్, ఎస్‌సీబీఏ సెట్ మరియు ఫోం మానిటర్ ఉపయోగించటం గురించి సిబ్బందికి అవగాహణ కల్పించారు. ఈ సధస్సులో జోన్-1 విశాఖపట్నం రీజనల్ ఫైర్ ఆఫీసర్ డి.నిరంజన్ రెడ్డి, శ్రీకాకుళం జిల్లా అగ్ని మాపక అధికారి జె.మోహన్ రావు, ఆఫీసర్ పైల అశోక్ మరియు రణస్థలం ఫైర్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: తెలియపట్టు మండల కేంద్రంలో గురువారం జరిగిన సంతలో స్థానికులు, వార్తకల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. రోజు రోజుకు వేసవి తాపం పెరుగుతుండటంతో ఉష్ణోగ్రతలు సైతం అధికంగా నమోదవుతున్న తరుణంలో మండల కేంద్రంలోని వారపు సంతలో కళాశీలు సంతలోని కోనుగోలుదారులకు, వర్తకులకు స్వచ్ఛందంగా మజ్జిగను పంపిణీ చేపట్టారు. మజ్జిక పంపీణీలో మీసాల నిరంజన్, కప్ప సురేష్ తదితరులున్నారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలంలో తలగాం పంచాయతీలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం టెక్కలి టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండల తెదేపా, జనసేన, బీజేపీ నేతలు మండలంలో తలగాం పంచాయతీలో ప్రతీ కుటుంబాన్ని కలిసి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, హనుమంతు రామకృష్ణ,మట్ట సుందరమ్మా పురుషోత్తం, మామిడి రాము, కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్, బసవల అప్పలస్వామి, మెండ దమయంతి, దివ్వల భీమశంకర్, కరుకోల లక్ష్మణ్, బంగారు ఆదినారాయణ, వనజంగి వేణుగోపాల్, వనజంగి కుర్మనాయకులు, దివ్వల ప్రసాద్, సనపల సింహాచలం, హనుమంతు కూర్మారావు, కంచరన చిరంజీవి, బగాది రామారావు, హనుమంతు నారాయణ స్వామి, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి,పరపటి చిన్నాయా రెడ్డి, కోళ్ల కామేష్, ధవల రామచంద్ర రావు,గురుబెల్లి బాలకృష్ణ, పొన్నాడ రాజారావు, టంకాల రమణ, మల్లిపెద్ది మధు, రంపాత్రుని ధర్మ రావు, పేర మురళి,పైల సోమేశ్వరరావు, బుడంకాయల అభిలాష్,బగాది హరి,ధోని బుజ్జి, నర్తు కృష్ణా రావు, గంది చంద్రరావు, మక్కా శంకర్ రెడ్డి, అల్లు తులసమ్మ, సలాన వినోద్ కుమార్, గండేటి భీమారావు, బెహర కాళీ,దవల శ్రీను, చల్ల అప్పన్న, తోట రాజశేఖర్,పంగ మన్మదరావు, కోరాడ రాంప్రసాద్, కెల్లి శ్రీరాములు, జీరు వెంకటరెడ్డి, బొడ్డేపల్లి షణ్ముఖరావు, సత్తారు మనోజ్ కుమార్, పేర మురళి, బగాది సునీల్, సోదుముడి కిరణ్, డెంకాడ అప్పలస్వామి, జలుమూరు వెంకట్, డొంకన రామకృష్ణ,మనోజ్ కుమార్ బెహర, మంచాల సింహాచలం, పేర శ్రీధర్, సాధు జోగారావు, పొన్నాడ రామారావు, నెయ్యాల జీవన్, సునీల్ కుమార్ మహాపాత్రో, ధవల రాజశేఖర్, పొట్నూరు చిరంజీవి, గంది సాయి, మురపాల అప్పారావు, ఆవల శ్రీరాములు, బొల్ల యోగి, నాకుల్ల భైరాం, బుద్ధ నాగభూసన్, గేదిల చిన్నయ్య, కర్ణిక అభిషేక్, కొండయ్య, పేర పాల్గొన రావు, నెయ్యాల జీవన్, చొక్కాకుల చిన్నారావు, శ్రీను, నాగరాజు, మరియ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రానున్న సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఇరువురు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నవీన్ కు గురువారం దాఖలు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత గణపతి జగదీశ్వరరావు (జగదీష్) ఎల్వి రాజశేఖర్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. ఆమదాలవలస నియోజకవర్గంలో స్వతంత్ర అభ్య ర్థులతో నామినేషన్లకు బోనీ పడింది. గురు వారం సమయం ముగిసేసరికి ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు ఇరువురు స్వతంత్ర అభ్యర్థులు అందించినట్లు ఆర్వో తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్ధులతో పాటు కుల సంఘ నాయకులు వివిధ ప్రజా సంఘ ప్రతిని ధులు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు ముహూర్తాలను నిర్ణయించుకుంటున్నారు. ఈసారి ఎన్నికలు అధిక నామినేషన్లతో రసవత్రంగా మారనున్నాయి.

రెండు నామినేషన్‌లు

విశాలాంధ్ర-రణస్థలం : సార్వత్రిక ఎన్నికల్లో భాంగా ఎచ్చెర్ల నియోజకవర్గం సంబందించి రణస్థలం తాహాశీల్దార్ కార్యలయంలో గురువారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు అభ్యర్థులు నడుపూరి ఈశ్వరరావు, నేతల ఈశ్వరరావులు నామినేషన్ వేసినట్లు ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్వి లక్ష్మణమూర్తి తెలిపారు.

ఎంజీఆర్‌కు మద్దతు తెలపాలంటూ చెట్టు శ్రీనివాసరావుని కలిసిన 'మామిడి'

విశాలాంధ్ర-హిరమండలం : మండలంలోని అంబావిల్లి గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ చెట్టు శ్రీనివాసరావుని తెలుగుదేశం జనసేన బిజెపి మామిడి గోవిందరావు గురువారం మర్యాదపూర్వకంగా మద్దత్తు పలకాలని కలిశారు. అనంతరం శ్రీనివాసరావు మద్దతు కూటమి అభ్యర్థి ఎంజీఆర్ కే ఉంటుందని ఎం జీ ఆర్ తెలిపారు. ఎం జీ ఆర్ వెంట ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు, సర్పంచ్ మండదండాని, సుంకరి కోటేశ్వర రావు, లాడే శ్రీకృష్ణ, యాళ్ల నాగేశ్వరావు, యాందవ తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అచ్చెన్న ముమ్మర ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-నందిగాం: గొల్లూరు, సొంటునూరు, రాంపురం గ్రామాలలో గురువారం కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంగళహారతులు ఇచ్చి పూలమాలలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అచ్చన్న మాట్లాడుతూ వైసీపీ పాలన లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అందరూ చూపు టిడిపి వైపే అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టెక్కలి శాసనసభ సభ్యులు కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. వైసీపీని చిత్తుగా ఓడించడానికి ప్రజలంతా ఒకటయ్యారని వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి కన్నీరే మిగిల్చారని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో కరెంటు బిల్లు ఎంత వచ్చేది వైసీపీ ప్రభుత్వంలో ఇప్పుడు ఎంత వస్తుందో ఒక్కసారి ఇంట్లో కూర్చొని ఆలోచించమని ప్రజలకు తెలియజేశారు. ప్రజలకు పథకాల రూపంలో రూపాయి ఇచ్చి మద్యం ఇసుక గ్యాస్ ధరలు పెంచి పది రూపాయలు లాక్కున్నది వైసీపీ ప్రభుత్వం అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇప్పుడున్న 3000 పింఛను 4000 రూపాయలు చేస్తామని అలాగే మహిళలందరికీ ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం కల్పి స్తామని ఆయన అన్నారు. తెలు గుదేశం ప్రభు త్వం అధికారం లోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు వేయిస్తామని అన్నారు. టిడిపి తోనే రాష్ట్ర భవిష్యత్ అని, బాబు పాలనతోనే భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు వివరించారు. ఆరు గ్యారెంటీ ల టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈయన వెంట టెక్కలి జనసేన టిడిపి నాయకులు నాయకులు కనితి కిరణ్ కుమార్, కూరాకుల యాదవ్, పాలాకి చంద్రశేఖర రావు, గొల్లూరు సర్పంచ్ జీరు నాని, పినకాణ అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఉపాధ్యక్షులుగా సంతోష్

విశాలాంధ్ర-మందస: మందసకు చెందిన సంతోష్‌కుమార్ పండా శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి సంతోష్‌కుమార్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసారు. ఆయన నియామకం పట్ల పార్టీ కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన వొరవడికి శ్రీకారం... నేడు శిరీషా నామినేషన్

విశాలాంధ్ర-పలాస : టీడీపీ పలాస నియోజకవర్గం అభ్యర్థి గౌతు శిరీషా నూతన వొరవడికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 19వ తేదీన ఉదయం 10.45 గంటలకు తన స్వగృహం నుంచి బయలుదేరి తనతో పాటు తనను బలపర్చిన పరిమితికి లోబడిన నలుగురు మహిళలతో నామినేషన్ దాఖలాలు చేయున్నారు. తీవ్రమైన ఎండలు దృష్టిలో పెట్టుకొని ర్యాలీలు, ఆర్భాటం లేకుండా నామినేషన్ ప్రక్రియ నిర్వహిస్తానని, దీనికి ప్రజలందరు దీవించి ఆశీర్వాదించాలని ఆమె కోరారు. లతన అభిమానులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకు తన స్వగృహానికి చేరుకోవాలని ఆమె కోరారు.

సేద తీరుతున్న జూనియర్ 'ధర్మాన' సోదరులు

ప్రియాగ్రహారంలో సేద తీరుతున్న జూనియర్ ధర్మాన సోదరులు

విశాలాంధ్ర-నరసన్నపేట : ఒక వైపు వేడెక్కిన ఎన్నికల ప్రచారం, మరో వైపు మండే సూర్యుడి ప్రతాపం. గురువారం పోలాకి మండలం ప్రియాగ్రహారం గ్రామంలో వడగాలుల మధ్య సాగుతున్న దాసన్న ఎన్నికల ప్రచారం. దాహార్తికి గురైన జూనియర్ ధర్మాన సోదరులు, రామలింగంనాయుడు, డా.కృష్ణచైతన్య శీతల పానియం సేవించి, సేద తీరారు. ఢిల్లీకి రాజైనా... ఒక తల్లికి బిడ్డ అయినట్లు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ తనయులైనా...ప్రకృతి వైపరీత్యానికి అందరూ సమానమే అన్నట్లుంది ఈ దృశ్యం.

మేలు చేసే నాయకుడునే గెలిపించండి

విశాలాంధ్ర-పోలాకి : రాష్ట్రాభివృద్ధి చేసిన నాయకుడు మేలుచేసిన నాయకుడు నే గెలిపించాలని రాష్ట్రా బిసి సెల్ జోనల్ ఇంచార్జి పోలాకి జిల్లా ప్రదేశిక సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం ప్రియాగ్రహారం పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నాన్న కృష్ణదాస్, ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, రాంలింగం నాయుడు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, పార్టీ అధ్యక్షుడు కణితి క్రిష్ణారావు, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, కలగదండు తాతారావు, జేసి ఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, యువజన విభాగం అధ్యక్షులు రెంటి కోట త్రినాధరావు, చింతు రాఘవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు తోపాటు స్థానిక సర్పంచ్ బెవర నూకరాజు తోపాటు మండల సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వాడవాడలా శ్రీరామనవమి ఉత్సవాలు.

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. ఎం సున్నాపల్లిలో ఉన్న రామాలయం వద్ద స్వర్గీయ బైపల్లి వెంకటస్వామి కుమారులు బైపల్లి ప్రకాష్ రావు, బైపల్లి మోహన్ రావు, బైపల్లి రామారావు, బైపెల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవృతవాల నిర్వహించారు. అలాగే మేఘవరం పంచాయతీ సూరాడవనిపేటలో సూరాడ షణ్ముఖరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించారు. అలాగే ఆకాశలఖవరం, సీతానగరం, అంట్లవరం, సంతబొమ్మాళి తో పాటు పలు గ్రామా గ్రామాల్లో వేంచేసి ఉన్న సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి ఆలయాల్లో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా సంతబొమ్మాళి మండలం జెడ్పీటీసీ పాల వసంత రెడ్డి, ఏ ఎం సి ఛైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, భజన కార్యక్రమంలో నిర్వహించారు.

సంక్షేమ సారధి జగన్ మళ్లీ రావాలి

విశాలాంధ్ర-సోంపేట: రాష్ట్ర ప్రజలకు జనరంజకమైన అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్లీ సీఎంగా గెలవాలని జెడ్పీ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం వైసీపీ అభ్యర్థిని పిరియా విజయ పేర్కొన్నారు. సోంపేట పట్టణంలో పలు వీధుల్లో గురువారం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద, శిలగాన భాస్కరరావు, రాజారావు, తడక జోగారావు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనించాలన్నా, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్నా, అవినీతి రహిత పాలన కావాలన్నా వైఎస్ జగన్‌కు పట్టం కట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఆంజనేయ ఆలయ అభివృద్ధికి శ్రీను సహకారం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో జలంత్ర హరిజన వీధిలో గల అభయాంజ నేయస్వామి ఆలయం సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీశయన చైతన్య దీపిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుద్ది శ్రీనివాసరావు తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు దాత శ్రీనివాస్ సహాయంతో ఆలయం చుట్టు గ్రిల్స్‌తో పాటు రేకుల షెడ్ నిర్మాణం కూడా చేపట్టారు. దీనిపట్ల హరిజనవీధి ప్రజలు అభివృద్ధి పనులు పూర్తయ్యాక గురువారం దుద్ది శ్రీనివాస్‌ను ఆహ్వానించి స్వామివారి తీర్ధప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల పరిశీలకులు వీరే...

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు, ఎన్నికల నియమావళిని సక్రమంగా అమలు చేసేందుకు ఆరుగురు ఎన్నికల పరిశీలకులు నియమితులయ్యారు. వీరిలో ముగ్గురు సాధారణ పరిశీలకులు కాగా, మిగిలిన ముగ్గురూ వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. వీరికి అన్నివిధాలా సహాయ సహాకారాలను అందించేందుకు, అవసరమైన సమాచారాన్ని ఇచ్చేందుకు ఏడుగురు లైజినింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నియమించారు. గజపతినగరం, నెల్లిమర్ల సాధారణ పరిశీలకునిగాహానీష్ ఛాబ్రా ను నియమించగా, అగ్రికల్చర్ జెడి వి.టి.రామారావును లైజినింగ్ అధికారిగా నియమించారు. ఎచ్చర్ల, రాజాంకు టలాట్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పరిశీలకునిగా, బొబ్బిలి గ్రౌండ్ వాటర్‌డిడి ఎస్.వి.కె దుర్గాప్రసాద్ ను లైజినింగ్ అధికారిగా నియమించారు.

ప్రతి ఒక్కరూ దయా గుణం కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కవిటి: ప్రతి ఒక్కరూ దయాగుణం దానగుణం కలిగి ఉండాలని ఉప సర్పంచ్ నీలాపు గోపిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలం గల నెల వంక పంచాయతీ సన్యాసి పుట్టుగ గ్రామంలో కోమాలో వున్న నౌపడ హంసమ్మ కు 30 వేల 300 రూపాయలు గ్రామస్తులు, యువత ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య పరీక్షలు నిమిత్తం గ్రామస్తులు యువత కలసి తక్షణ సహాయం క్రింద నగదును అందజేసినట్లు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి హంసమ్మకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువత పాల్గొన్నారు.

ఐతమ్ లో నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్ అండ్ హెచ్ మరియు ఎంబిఎ విభాగాల పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న సాయిబాబు నెయ్యిల రచించిన 'బిజినెస్ ఎకనామిక్స్' అనే నూతన పుస్తకాన్ని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ పుస్తకం బిటెక్ మొదటి ఏడాది మరియు ఎంబిఎ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ డి.ఆజాద్, బిఎస్అండ్ హెచ్ ఒడి డాక్టర్ ఆర్.శాంతికుమార్, ఎంబిఎ హెచ్‌ఒడి డాక్టర్ బి.శివకుమార్, పుస్తక రచయిత సాయిబాబులు పాల్గొన్నారు.

ఒంద్రుజోల లో వైసిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర -కొత్తూరు: మండలం ఒంద్రుజోల గ్రామంలో టీడీపీ పార్టీ కి చెందిన పలువురు వైసిపి పార్టీలో చేరారు. ఎంఎల్‌ఏ వైసిపి అభ్యర్థి.రెడ్డి శాంతి వీరిని పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు . ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ ఛైర్మెన్ చింతాడ. సూర్య నారాయణ ,వైసిపి నాయకులు గోగుల వర ప్రసాద్ నాయుడు భూర్లె శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

సూపర్ సిక్స్ పథకాలే టీడీపీ విజయానికి సూపానాలు

- ఇంటింటా ప్రచారంలో కూన వెల్లడి

విశాలాంధ్ర -పొందూరు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి సోపానాలని ఆమదాలవలస నియోజకవర్గ టిడిపి అభ్యర్థికూన రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. మండల కింతల గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొనిపై విధంగా అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమ నిరంకుశ విధానాలపై ప్రజలు విసిగిచింది ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి పల్లెలో ప్రజలు టిడిపికి పలుకుతున్న స్వాగతాన్ని చూస్తే రాష్ట్రంలో 175కు 175 స్థానాలు విజయ డంకా మూగిస్తామని ఆయన తెలిపారు. రామరాజ్య స్థాపన కోసం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి మహిళలు స్వాగతం పలుకుతూ ఆనంద ఉత్సవాలతో ప్రచారంలో పాల్గొనడం వైసీపీకి మింగుడు పడక కార్యకర్తలపై దౌర్జన్యాలు దిగుతున్నారనివారన్నారు.ప్రతి గ్రామాలలో తెలుగుదేశం జెండా చేత భూని ప్రచారానికి జనం ఎగబడుతున్నారని గెలుపు వాతావరణం చూసి వైసీపీకి గుండె దడ పట్టిందని వార్వలేని వైసిపికీ ఈ ఎన్నికలతో కాలం చల్లబోతుందన్నారు. గ్రామంలో ముమ్మరంగా ఇంటింటా ప్రచారం చేశారు. శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆముదాల వలస నియోజకవర్గంఎమ్మెల్యే అభ్యర్థి కూన రవి కుమారులకు ఇంటింటా ఘన స్వాగతం పలికారు. పురవీధుల్లో పుష్ప వర్షాలు కురిపించారు. మహిళలు మంగళ హారతులతో, నుదుట విజయం తిలకం దిద్ది అభ్యర్థులను దీవించారు.

- కింతలలో వైసీపీకి భారీ షాక్...

కూటుకుప్పల హనుమంతరావు సమక్షంలో జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 95 కుటుంబాలు వైసీపీకి గుడ్ బై చెప్పి దేశం గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహరరావు, మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, బలగ శంకర భాస్కరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బడాన శేషగిరి నాయుడు, డి గణపతి, కూన సత్యనారాయణ, అన్నేపు రాము, సి పానశ్రీరంగ నాయకులు, వందన మురళి, పి అప్పలనాయుడు, శ్రీనివాసరావు, అనకాపల్లి చినరంగ, అప్పన్న, సీతారాం, అసిరి నాయుడు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: సోంపురం జంక్షన్ దగ్గరలో పురుగుల మందు తాగి అలమండ గ్రామానికి చెందిన పాకలపాటి శ్రీనివాసరాజు 43 అనే వ్యక్తి గురువారం మృతి చెందినట్లు ఎస్సై ఆర్ గోపాల్ తెలిపారు. ఇటీవల కాలంలో ఈ నెల 14వ తేదీన మృతిని పై పోక్సో కేసు లక్కవరపుకోట పోలీస్ స్టేషన్లో నమోదయినందున మృతుడు శ్రీనివాసరాజు మనస్థాపం చెంది పరారీలో ఉండి పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తన తల్లి పాకలపాటి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపా ప్రభుత్వ అధికారంలోకి రావాలి

- జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ

విశాలాంధ్ర-కవిటి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు.ఈ మేరకు గురువారం మండలంలోని వరక పంచాయతీలో వరక గ్రామం తో పాటు పలు గ్రామాలలో వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకాలను వివరిస్తూ సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ వైకాపా విజయానికై ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు,శ్రేణులతో కలిసి ఆమె ప్రసారం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లపాటు వైకాపా ప్రభుత్వంలో రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు.అటువంటి ప్రభుత్వాన్ని మరలా ఆశీర్వదించాలని ఆమె పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారానికి రావాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఎమ్మెల్యేగా విజయ ను ఎంపీగా తిలక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్ పురియ, ఎంపిటిసి సభ్యులు పిరియ కృష్ణారావు, బెందళం జయప్రకాష్, బద్రి ప్రకాష్, ఎన్ని అశోక్, జగదీష్ బిసాయి, బెండి జగదీష్, ఎన్.దూదయ్య, ఎన్.శివాజీ, ఎంపిటిసిలు, సర్పంచులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. జగతిలో... మండలంలోని జగతి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు,మండల వైస్ ఎంపీపీ పూడి నేతాజీ స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా పిరియా విజయ ను,పార్లమెంట్ సభ్యునిగా పేరాడ తిలక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూసరాజు, వైయస్సార్ సిపి నాయకులు పూడి మౌర్య సారధి,బావన నూకరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణలో నివాసం ఉంటున్న, స్థానిక ఓటర్లు లకు వద్ద సూపర్ సిక్స్ కార్యక్రమం

ఆర్‌హెచ్‌పురం టీడీపీ నాయకులు వెళ్లి ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: సంతబొమ్మాలి మండలం ఆర్ హెచ్ పురం గ్రామానికి చెందిన ఓటర్లు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లో ఉండడంతో, ఆ గ్రామానికి చెందిన తెలుగు పార్టీ నాయకులు ఎన్ని గౌరీ నాయుడు, ఎన్ని డిలేశ్వరావులు నాయకత్వములో సికింద్రాబాద్ వెళ్లి సూపర్ సిక్స్ బాబుష్యూటీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ వెళ్లి అక్కడే నివాసం ఉంటున్న ఈ పంచాయతీ ఓటర్ల వద్దకు వెళ్లి, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చంనాయుడు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారికి తెలియజేశారు. అలాగే రాబోవు తెలుగుదేశం ప్రభుత్వంలో, తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేపట్టబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్ని శ్రీకాంత్, అఖిల నీలకంఠేశ్వరరావు, పోలాకి వీరన్న, తాడేల సింహాచలం, ఏరాబాటి రాజు, పోలాకి జైరామ్,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు వైసీపీ నాయకులు చేరిక

టిడిపి పార్టీ కండువా వేసుకున్న వైసిపి నాయకులు:

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వలసల జోరు పెరిగింది. ఆముదాలవలస నియోజకవర్గంలోని పలు వురు వైసిపికి చెందిన నాయకులు వారి అనుయాయులు తెలుగుదేశం పార్టీలో గురువారం ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ ఆధ్వర్యంలో సుమా రు 160 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సాద రంగా పార్టీలోకి కండవా వేసి ఆహ్వానం పలికారు. పట్టణంలోని కుద్దిరాం, లక్ష్మిడిపేట గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సాదు సాయికుమార్, దుంపల గోవిందరావు ఈ రెండు వార్డుల్లో సారథ్యం వహించారు. పొందూరు మండలం కింతలి ఎంపీటీసీ కూటికుప్పల హనుమంతరావు, సర్పంచ్ పైడి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సుమారు 85 కుటుంబాలు గురువారం కూన రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడింది అని మంచి విజన్ వున్న నాయకుడు చంద్రబాబు అని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్న ఉద్దేశంతోనే చేరామని తెలిపారు. తెలు గుదేశం పార్టీ విజయం కోసం నిరంతరం పని చేస్తామని వారు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గం కూటమి అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి అన్నారు. మండలంలోని జాకేరు, కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజుపేట గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు సారథ్యంలో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.అలాగే టిడిపి మేనిఫెస్టోలో గల సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి కార్యదర్శి గొంప కృష్ణ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణలు మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో భాగంగా వైయస్ జగన్ మద్యనిషేధం అని చెప్పి రాష్ట్ర మహిళలను మోసం చేశారని, అలాగే ప్రతి గ్రామంలో కల్తీ మద్యంతో ఏరులై పారిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకున్న ఈ సైకో ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా అని అన్నారు. అలాగే యువతకి ఉద్యోగ అవకాశాలు లేక వలస వెళ్లే పరిస్థితి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. అరకొర సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. మసి పూసి మారేడు చేసినట్లు సీఎం జగన్మోహన్ రెడ్డి లేని అభివృద్ధిని చూపించి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పాలనను గతంలో ఎక్కడా చూడలేదని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఒక్క అవకాశం ఇస్తే శృంగవరపుకోట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. తెదేపా అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపేట వేస్తామని అన్నారు. సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల ఆర్థిక బలోపేతమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో కోళ్ల లలిత కుమార్ ని ఎమ్మెల్యేగా, శ్రీ భరత్ ను ఎంపీగా గెలిపించేందుకు ప్రజలు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు సుంకరి అప్పారావు, ఆయా గ్రామాల సలాది సరేంద్ర, ఎర్ర ప్రగడ సూర్యం శంకర్, జగన్, బాలకృష్ణ, కోన సత్యం, ఏదువాక రామకృష్ణ, జొన్నపల్లి రమణ లతోపాటు నాయకులు గొర్లె నాగరాజు గోగాడ జగన్నాథం నాయుడు, దుల్ల వెంకటరమణ, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు బంగారు నాయుడు బాజంకి మహేష్,రంది మహేష్,వంటాకు త్రినాద్ నాగిరెడ్డి ముత్యాలయుడు,గుమ్మడి గణేష్, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.